వన్‌టౌన్ : ఎంత సమాచారాన్ని నిక్షిప్తం చేయగలమో అంతమేర ప్రగతిని అందిపుచ్చుకోగలమని కృష్ణా విశ్వవిద్యాలయం కంప్యూటర్స్ విభాగాధిపతి డాక్టర్ ఎం.బాబూరెడ్డి అన్నారు. పాతబస్తీలోని కేబీఎన్ కళాశాల కంప్యూటర్స్ విభాగం ఆధ్వర్యంలో 'డేటా సైన్సెస్ - ఇట్స్ అప్లికేషన్స్' అంశంపై రెండు రోజుల జాతీయ వర్క్‌షాప్ శుక్రవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ బాబూరెడ్డి మాట్లాడుతూ సమాచారాన్ని నిక్షిప్తం చేయటాన్ని డేటాగా పిలవడం జరుగుతుందన్నారు. డేటాను అధికంగా భద్రపరిచేందుకు విస్తృత పరిశోధనలు నిర్వహిస్తూ అనేక నూతన ఆవిష్కరణలను తీసుకువస్తారన్నారు. సమాచారాన్ని భద్రపరచటమే కాకుండా అందులో కావాల్సిన సమాచారాన్ని తీసుకోవటం, ఉన్న సమాచారాన్ని విశ్లేషణ చేయటం వంటి అంశాలపై ఇటీవల మరింత లోతైన పరిశోధనలు కొనసాగుతున్నాయన్నారు. సాఫ్ట్‌వేర్ నిపుణుడు గుంటూరు సురేష్ మాట్లాడుతూ సమాచారాన్ని భద్రపరచుకోవటం కంప్యూటర్స్ రంగంలో చాలా ముఖ్యమైన అంశమన్నారు. దీనిపైనే మిగిలిన విభాగాలు పని చేస్తాయన్నారు. కంప్యూటర్‌పై పట్టుసాధించిన విద్యార్థులకు మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు ఉప్పల సాంబశివరావు, పీజీ డైరెక్టర్ నరసింహారావు, అటానమస్ డైరెక్టర్ రమేష్, కంప్యూటర్స్ విభాగాధిపతి డేవిడ్ జాన్సన్, పీజీ కంప్యూటర్స్ విభాగాధిపతి పి.భారతి పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎం.బాబూరెడ్డి

Sat, 16 September 2017

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

**A College with Potential for Excellence (CPE)**

**All India 92nd Rank in NIRF by MHRD**

## College Activity Register 2017-18

| S. No | Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Persons | No. of Students participated | Brief Report of the Activity | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 16th September, 2017 | Physics & Electronics | Rally & Guest Lecture | International Day for the Preservation of Ozone Layer | Dr. P. Brahmaji Rao, Asst. Prof., Dept. of Environmental Sciences, ANU | 80 | To create awareness about the importance of Ozone and adverse effects caused by the depletion of Ozone in the society. Staff and students of the department has conducted a rally. | Dr. PB Sandhya Sri |





### ఓజోన్ పొర పరిరక్షణతోనే మానవ మనుగడ

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** ఓజోన్ పొరను పరిరక్షించినప్పుడే మానవ మనుగడ సాధ్యమవుతుందని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎన్విరాన్‌మెంట్ సైన్సెస్ విభాగం ఆచార్యుడు బ్రహ్మాజీరావు అన్నారు. కొత్తపేట కేబీఎన్ కళాశాలలోని భౌతిక శాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఓజోన్ పరిరక్షణపై సదస్సు, అవగాహన ప్రదర్శనను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓజోన్ పొరకు సంబంధించి విజ్ఞాన శాస్త్ర విద్యార్థులుగా అవగాహన పెంచుకోవాలని అన్నారు. మానవుడు వినియోగించే విలాస వస్తువుల నుంచి వచ్చే వాయువులు ఓజోన్ పొరను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని అన్నారు. నేటి మానవ జీవన విధానాలు పర్యావరణాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్ నారాయణరావు మాట్లాడుతూ సమాజంలో సాంకేతిక ప్రగతి విస్తరిస్తున్న కొలదీ పర్యావరణానికి విఘాతం కలుగుతూనే ఉందని అన్నారు. ఓజోన్ పొరను పరిరక్షించుకునేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ భాగ్యకుమార్, అధ్యాపకులు నాగభూషణం, కాంతారావు, సాంబశివరావు, హేమచంద్రరావు, పాల్గొన్నారు.



అవగాహన ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

**A College with Potential for Excellence (CPE)**

**All India 92nd Rank in NIRF by MHRD**

## College Activity Register 2017-18

| S. No | Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Persons | No. of Students participated | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 22nd September, 2017 | NSS | Guest Lecture | "Art of Living" | Sri D. Srinivasa Raju, Art of Living Teacher | 70 | Sri V. Seshagiri Rao |





# సుదర్శన క్రియతో జీవితం ఆనందమయం

మాట్లాడుతున్న శ్రీనివాసరాజు

వన్‌టౌన్ : సుదర్శన క్రియతో జీవితం ఆనందమయమవుతుందని ఆర్ట్ ఆఫ్ లివింగ్ సాధకుడు డి.శ్రీనివాసరాజు అన్నారు. కేబీఎన్ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగాల ఆధ్వర్యాన ఆ కళాశాల ఆవరణలో శుక్రవారం సుదర్శన క్రియ ఉపయోగం అంశంపై సదస్సు జరిగింది. ఆయన మాట్లాడుతూ మారుతున్న జీవన పరిస్థితులు, వేగవంతమైన జీవన విధానం తదితర అంశాలు ప్రజల మానసిక స్థితిని ప్రభావితం చేస్తున్నాయన్నారు. దీంతో శరీరక సమస్యలు కూడా చుట్టుముడుతున్నాయన్నారు. వీటి నుంచి బయటకు రావాలంటే ధ్యానం, యోగ వంటి అంశాలను సాధన చేయటం ఒకటే మార్గమన్నారు. ఇందులో భాగంగా పండిట్ రవిశంకర్ రూపొందించిన సుదర్శన క్రియ చాలా ఉపయుక్తంగా ఉంటుందన్నారు. 150 దేశాల్లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ సుదర్శన క్రియ గురించి ప్రచారం చేస్తోందన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎస్.రజిత్‌కుమార్ మాట్లాడుతూ విద్యా రంగంలో ఇటీవల ఒత్తిడి మరింత తీవ్రమైందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు, పారిశ్రామికవేత్త తొండెపు శ్రీనివాస్, అకడమిక్ డైరెక్టర్ జె.పాండురంగారావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి.భాగ్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sat, 23 September 2017
epaper.andhrajyothy.com//c/22434558

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

**A College with Potential for Excellence (CPE)**
**All India 92nd Rank in NIRF by MHRD**

## College Activity Register 2017-18

| S. N | Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Persons | No. of Students participated | Brief Report of the Activity | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 23rd September, 2017 | Hindi | National Seminar | UGC Sponsored One Day National Seminar on "Rajbasha Hindi: Anuvad ki Samasyaen" | Sri. V. Mohan Rao, Lecturer in Hindi, SRR & CVR Govt. Degree College, Vijayawada | 60 | This Seminar input is intended to overcome the linguistic and cultural barriers in translation of literatures | Sri P. Devaraj Kumar |





# అనువాదాలతో భాష మరింత సరళం

## కేంద్రీయ వర్సిటీ హిందీ విభాగాధిపతి ఆర్‌ఎస్.సర్రాజు

ప్రజాశక్తి - వన్‌టౌన్

ఏ భాష అయినా అందులోని సాహిత్యం ఇతర భాషల్లోకి అనువాదం జరిగినప్పుడు ఆ భాష మరింత సరళం, పరిపుష్టమవుతుందని హైదరాబాద్‌లోని కేంద్రీయ విశ్వవిద్యాలయం హిందీ విభాగాధిపతి ఆర్‌ఎస్.సర్రాజు అన్నారు. కెబిఎన్ కాలేజీ హిందీ విభాగం ఆధ్వర్యంలో 'జాతీయ భాష హిందీ అనువాదాల్లో నెలకొన్న సమస్యలు' అనే అంశంపై ఒక రోజు జాతీయ సదస్సు సోమవారం కాలేజీ ఆవరణలో జరిగింది. ఈ సదస్సు సర్రాజు ప్రారంభించి మాట్లాడుతూ దేశంలోని 130 కోట్ల మంది భారతీయుల ఐక్యత చాటే భాషగా హిందీ ఉందన్నారు. హిందీ భాషా సాహిత్యానికి సంబంధించి దేశంలోని అన్ని ప్రాంతీయ బాషల్లో విస్తృత అనువాదం ఉందన్నారు. అనువాదాలు చేసే క్రమంలో చిన్నచిన్న మార్పులు తప్పనిసరి అన్నారు. దక్షిణ భారత హిందీ ప్రచార సభ పిజి విభాగాధిపతి డాక్టర్ పేరిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ అనువాదాలు వచ్చినప్పుడే ఆయా ప్రాంతాల్లో ఉన్న భాష, సంప్రదాయాలు, సంస్కృతులు, ఆచార వ్యవహారాలు ఇతరులకు తెలుస్తాయన్నారు. ఇటీవల అనువాదాల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని, ఈ పరిణామం భాషకు, సమాజానికి కూడా మంచిది కాదన్నారు. కాలేజీ పాలక మండలి అధ్యక్షులు ఉప్పల సాంబశివరావు, ప్రిన్సిపల్ డాక్టర్ వి.నారాయణరావు, రాజభాష అమలు అధికారిణి వీణాతిర్కి, ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ కాలేజీ హిందీ విభాగాధిపతి వి.మోహనరావు, కెబిఎన్ హిందీ విభాగాధిపతి పి.దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

సదస్సును ప్రారంభిస్తున్న సర్రాజు

Tue, 26 September 2017
epaper.prajasakti.com//c/22489743

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA


**A College with Potential for Excellence (CPE)**

**All India 92nd Rank in NIRF by MHRD**

## College Activity Register 2017-18

| S. No. | Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Persons | No. of Students participated | Brief Report of the Activity | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 23rd September, 2017 | PG Dept. of Commerce & Business Administration | National Seminar | UGC Sponsored One Day Seminar on "GST: A New Dawn to Tax Regime" | Sri Ch. CV Ravi Kanth, Deputy Commissioner of State Service Tax | 73 | The Idea behind implementation of GST is to offer win-win situation to all stake holders concerned. However there are fears of disruption perceived by many in the rushed transactions to the new regime. | Prof. V. Narasimha Rao |



**ఆర్థిక సంస్కరణల్లో జీఎస్టీ ఒక మైలు రాయి**

మాట్లాడుతున్న వై.కిరణ్‌కుమార్


చిట్టినగర్, న్యూస్‌టుడే: భారత దేశంలో ఇటీవల కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆర్థిక సంస్కరణల్లో జీఎస్టీ ఒక మైలు రాయి వంటిదని రాష్ట్ర పన్నుల శాఖ సహాయ కమిషనర్ వై.కిరణ్‌కుమార్ అన్నారు. కొత్తపేట కేబీఎన్ కళాశాలలో కామర్స్ అండ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో 'పన్నుల వ్యవస్థలో జీఎస్టీ ఒక నూతన అధ్యాయం' అనే అంశంపై జాతీయ స్థాయి సదస్సును శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన వస్తు సేవల పన్ను వల్ల ఆర్థిక వ్యవస్థలో పారదర్శకత మరింత పెరగనుందని అన్నారు. ఆర్థిక వ్యవస్థ పటిష్టం కావడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. పన్ను ఎగవేతదారులను పూర్తిగా నియంత్రించేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. జీఎస్టీ ప్రస్తుతం ప్రారంభ దశలో ఉండటంతో దానిపై ప్రజల్లో, వ్యాపార వర్గాల్లో కొంత అవగాహనారాహిత్యం నెలకొందని అన్నారు. అయితే రానున్న రోజుల్లో దానిపై అన్ని వర్గాలను అవగాహన పరిచేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలను నిర్వహిస్తుందని చెప్పారు. రాష్ట్ర పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ సీహెచ్.రవికాంత్ మాట్లాడుతూ జీఎస్టీ ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. సీఏ లక్ష్మణరావు మాట్లాడుతూ గతంలో ఉన్న పన్నుల విధానంలో అనేక సంక్లిష్టమైన అంశాలు ఉన్నాయని అన్నారు. ఫలితంగా వ్యాపార వర్గాలు, వినియోగదారులకు నష్టం కలిగించే రీతిలో పన్ను విధింపు కొనసాగిందని పేర్కొన్నారు. జీఎస్టీతో అలాంటి వాటికి అడ్డుకట్ట పడిందని చెప్పారు. ప్రారంభంలో కొంత ఇబ్బంది ఉన్నప్పటికీ రానున్న కాలంలో దేశానికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో సీఏ కిశోర్ కుమార్, కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు సాంబశివరావు, రజిత్‌కుమార్, ప్రిన్సిపల్ నారాయణ రావు, పీజీ డైరెక్టర్ నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.


# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

**A College with Potential for Excellence (CPE)**
**All India 92nd Rank in NIRF by MHRD**

## College Activity Register 2017-18

| S. No. | Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Persons | No. of Students participated | Brief Report of the Activity | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 25th September, 2017 | PG Chemistry | National Workshop | UGC Funded One Day National Workshop on “Spectroscopy & Analysing Spectral Data” | Dr. D. Rama Sekhar Reddy, HOD, Chemistry, KRU, MTM | 85 | He enlightened the participants by telling about the importance of Spectroscopy in various fields | Dr. G. Krishnaveni |



# ఆరోగ్య పరిరక్షణకు రసాయనశాస్త్రం బాసట

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** వైద్య రంగం ద్వారా రసాయనశాస్త్రం ప్రజల ఆరోగ్య పరిరక్షణకు బాసటగా నిలుస్తోందని కృష్ణా విశ్వవిద్యాలయం రసాయనశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ డి.రామశేఖర్‌రెడ్డి అన్నారు. కొత్తపేట కేబీఎన్ కళాశాల పీజీ కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో స్పెక్ట్రోస్కోపీ అండ్ స్పెక్ట్రోస్కోపికల్ అనాలసిస్ అనే అంశంపై యూజీసీ సౌజన్యంతో జాతీయ సదస్సును మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెక్ట్రోస్కోపీ మానవజాతికి అనేక రూపంలో ఉపయోగపడుతుందని అన్నారు. మానవ శరీరంలోని వివిధ అవయవాల పనితీరును ఎంఆర్ఐ స్కాన్ ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు. భూమిపై పెరుగుతున్న కాలుష్యాన్ని కనుగొనేందుకు, వాటి పని తీరును తెలుసుకునేందుకు స్పెక్ట్రోస్రోపీ పాత్ర చాలా కీలకమైందని చెప్పారు. నన్నయ్య విశ్వవిద్యాలయం రసాయనశాస్త్ర ఆచార్యుడు డాక్టర్ బి.జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రసాయన శాస్త్రంలోని పలు రంగాలు మానవాళికి వివిధ రూపాల్లో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. ఔషధాల తయారీకి, వాటి పని తీరు తెలుసుకునేందుకు స్పెక్ట్రోస్కోపీ కీలకమని చెప్పారు. విజ్ఞాన్ విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగాధిపతి ఆచార్య వి.అనూరాధ మాట్లాడుతూ రసాయన శాస్త్రంలో ఉపాధి అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు సాంబశివరావు, ప్రిన్సిపల్ నారాయణరావు, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ రామశేఖర్‌రెడ్డి

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

**A College with Potential for Excellence (CPE)**

**All India 92nd Rank in NIRF by MHRD**

## College Activity Register 2017-18

| S. No. | Date | Organized by | Title of the Activity | Details of Chief Guest | No. of Students participated | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|
| 1 | 25th & 26th September, 2017 | Department of Physical Education | Krishna University Intercollegiate Chess Tournament (Men & Women) 2017-18 | Sri D. Srihari, General Secretary, AP State Chess Association | 50 | Dr. M. Sambasiva Rao |

## Inter-college chess tourney begins

OUR BUREAU

**Vijayawada:** Andhra Pradesh Chess Association general secretary D Srihari on Monday inaugurated Krishna University inter-colleges chess tournament held at KBN College in Vijayawada city.

Speaking on the occasion, he expressed concern over poor students participation in the tournaments. Even 10 per cent of the students are not participating in the tournaments, he said and added the students who participate in the sports will be active and excel in the education also. He urged the educational institutions to give priority to sports.

Krishna University sports department secretary Dr N Srinivasa Rao said though the university recently started, they are conducting 40 per cent of the tournaments and allocating sufficient funds for conducting the tournaments besides providing infrastructure for tournaments.

He said the university students participated in the State-level and national-level tournaments and bagged several prizes and brought name and fame to the university and the state. KBN College Principal V Narayana Rao was also present.



*Students participate in the Krishna University inter-colleges chess tournament held at the KBN College in Vijayawada city on Monday*



చెస్ టోర్నమెంట్‌లో క్రీడకారులు

## క్రీడలకు ప్రాధాన్యతనివ్వాలి

పాతబస్తీ, సెప్టెంబర్ 25: విద్యా సంస్థలు క్రీడలకు సముచితమైన ప్రాధాన్యత నివ్వాలని ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి శ్రీహరి అన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల చెస్ టోర్నమెంట్ నగరంలోని కెబిఎస్ కళాశాలలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన డి శ్రీహరి మాట్లాడుతూ రానురాను విద్యా సంస్థల్లో క్రీడలను నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. విశ్వవిద్యాలయం క్రీడా విభాగ కార్యదర్శి డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ కృష్ణా విశ్వవిద్యాలయం బాల్యదశలో ఉన్నప్పటికీ 40 క్రీడాంశాల్లో టోర్నమెంట్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి నారాయణరావు మాట్లాడుతూ గడచిన ఐదు దశాబ్దాలుగా కెబిఎస్ కళాశాల క్రీడలకు సముచితమైన స్థానం కల్పించి విద్యార్థులను ప్రోత్సహిస్తుందన్నారు. టోర్నమెంట్‌ను కళాశాల క్రీడా విభాగాధిపతి డాక్టర్ ఎం సాంబశివరావు నిర్వహించగా అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

**A College with Potential for Excellence (CPE)**

**All India 92nd Rank in NIRF by MHRD**

## College Activity Register 2017-18

| S. No. | Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Persons | No. of Students participated | Brief Report of the Activity | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 9th October, 2017 | Forum for Women Empowerment | Guest Lecture | Interactive Session on "Gender Sensitivity" | Prof. Ch. Swaroopa Rani, Director, Centre for Women Studies, ANU, Guntur | 80 | Gender sensitizing is about changing behavior and instilling empathy into the views that we hold about our own and the other genders | Dr. G. Krishnaveni |





మంగళవారం 10 అక్టోబరు 2017

'వివక్ష లేని సమాజం కోసం పని చేయాలి'

మాట్లాడుతున్న స్వరూపారాణి

చిట్టినగర్, న్యూస్‌టుడే: లింగ వివక్ష లేని సమాజం కోసం అందరూ కలిసికట్టుగా పని చేయాలని నాగార్జున విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ ఉమెన్ స్టడీస్ డైరెక్టర్ ఆచార్య సీహెచ్. స్వరూపారాణి అన్నారు. కొత్తపేట కాకరపర్తి భావనారాయణ కళాశాల మహిళా సాధికారత వేదిక ఆధ్వర్యంలో జెండర్ సెన్సిటివిటీ అనే అంశంపై సోమవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజం ఎంతో అభివృద్ధి సాధించినప్పటికీ లింగ వివక్ష ఇంకా కొనసాగడం విచారకరమని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నా.. ఎక్కడో ఒక చోట ఆ వివక్షత బయట పడుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ప్రతి ఒక్కరూ దీనిపై ఆలోచన చేయాలని సూచించారు. వివక్ష అనే భావ దారిద్ర్యం నుంచి సమాజం బయటకు రావడానికి అందరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా సాధికారత వేదిక కన్వీనర్ కృష్ణవేణి, వి.జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

**A College with Potential for Excellence (CPE)**
**All India 92nd Rank in NIRF by MHRD**

## College Activity Register 2017-18

| S. No. | Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Persons | No. of Students participated | Brief Report of the Activity | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 21st October, 2017 | UGC – Women Studies' Centre | Awareness Programme | Breast Cancer | Dr. Nagarjuna, Oncologist, Nagarjuna Hospitals, Vijayawada | 80 | Breast cancer awareness is an effort to raise awareness and reduce the stigma of breast cancer through education on symptoms and treatment. | Dr. G. Krishnaveni |





## క్యాన్సర్‌పై అవగాహన అవసరం

మాట్లాడుతున్న అంకాలజిస్ట్ రాజేష్

**ప్రజాశక్తి - వన్‌టౌన్**

ప్రతి ఒక్కరూ క్యాన్సర్ కారకాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా ఆ వ్యాధి బారిన పడకుండా దూరంగా ఉండవచ్చని నాగార్జున ఆసుపత్రి అంకాలజిస్ట్ డాక్టర్ కె.రాజేష్ అన్నారు. కొత్తపేటలోని కెబిఎస్ కాలేజీ మహిళా సాధికారిత వేదిక ఆధ్వర్యంలో శనివారం రూట్స్ హెల్త్ ఫౌండేషన్ సహకారంతో రొమ్ము కాన్సర్‌పై అవగాహన సదస్సు కాలేజీ సెమినార్ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ కాన్సర్ గురించి అవగాహన అవసరమన్నారు. రొమ్ములో గడ్డలు వచ్చినప్పుడు తప్పని సరిగా పరీక్షలు చేయించుకోవాలన్నారు. శరీరంలో ఎక్కడ ఎటువంటి గడ్డలు ఏర్పడినా అవి అసాధారణంగా అనిపిస్తే జాగ్రత్త పడటం ఉత్తమమన్నారు. కళాశాల సీనియర్ అధ్యాపకులు డాక్టర్ వి.సుభాషిణి మాట్లాడుతూ మహిళలు ఆరోగ్య పరంగా జాగ్రత్తలు పాటించాలన్నారు. గృహిణిలు ఆరోగ్యంగా ఉంటేనే, ఆరోగ్య పరమైన జాగ్రత్తలు తీసుకుంటేనే ఆ కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రూట్స్ ఫౌండేషన్ మహిళా విభాగం కన్వీనర్ కె.మాధవి, మహిళా సాధికారిత వేదిక కన్వీనర్ జి.కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

Sun, 22 October 2017
epaper.prajasakti.com//c/23115603

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

**A College with Potential for Excellence (CPE)**

**All India 92nd Rank in NIRF by MHRD**

## College Activity Register 2017-18

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Persons | No. of Students participated | Brief Report of the Activity | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|---|
| 15th November, 2017 | NSS | Awareness Programme | "Legal Awareness" | Sri G. Bhupal Reddy, Chief Metropolitan Magistrate, Vijayawada | 85 | Legal Awareness can empower people to demand justice accountability & effective remedies at all levels. | Sri V. Seshagiri Rao |






నైతిక ప్రవర్తనతో ఆరోగ్యకర సమాజం

చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ భూపాల్‌రెడ్డి

న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి భూపాల్‌రెడ్డి

Fri, 17 November 2017

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

## A College with Potential for Excellence (CPE)
## All India 92nd Rank in NIRF by MHRD

## College Activity Register 2017-18

| Date | Organized by | Title of the Activity | Details of Resource Persons | No. of Students participated | Name of the Incharge |
|---|---|---|---|---|---|
| 6th November, 2017 | Management | 53rd College Foundation Day Celebrations | Prof. S. Rama Krishna Rao, Vice – Chancellor, KRU | All Staff & Students | Dr. V. Narayana Rao |





ఆంధ్రజ్యోతి 19

మాట్లాడుతున్న ఆచార్య రామకృష్ణారావు, కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు

# కేబీఎన్ కళాశాల సేవలు అపూర్వం

కృష్ణా వర్సిటీ ఉపకులపతి ఆచార్య ఎస్.రామకృష్ణారావు

రక్తదాతలు రియల్ హీరోలు
డాక్టర్ సమరం

ఆంధ్రజ్యోతి Tue, 07 November 2017
epaper.andhrajyothy.com//c/23523126

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

**A College with Potential for Excellence (CPE)**

**All India 92$^{nd}$ Rank in NIRF by MHRD**

## College Activity Register 2017-18

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Persons | No. of Students participated | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|
| 14$^{th}$ -20$^{th}$ November, 2017 | Library & Information department | National Library Week | 50$^{th}$ National Library Week Celebrations | Dr. GV Poorna Chand, General Secretary, Krishna District Writer's Association | 145 Students | Sri V. Tirupathi Rao |






# మాతృభాషతోనే విజయాలు

జిల్లా రచయితల సంఘం
ప్రధాన కార్యదర్శి పూర్ణచంద్

వన్‌టౌన్ : మాతృభాషలో పట్టుసాధించినప్పుడే మిగిలిన రంగాల్లో విజయాలను సొంతం చేసుకోగ లరని జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ జీవీ పూర్ణచంద్ అన్నారు. కాకరపర్తి భావనా రాయణ కళాశాల డిపార్ట్‌మెంట్ ఆఫ్ లైబ్రరీసైన్స్ ఆధ్వర్యంలో 50వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాల ప్రారంభ సభ ఆ కళాశాల రీడింగ్ రూమ్‌లో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పూర్ణచంద్ మాట్లాడుతూ సమా జాన్ని జాగృతం చేయటానికి గ్రంథాలయాలు అద్భుతమైన పాత్ర పోషిస్తున్నాయన్నారు. తెలుగు భాష సాంకేతికతను అందిపుచ్చుకొని మరింత విస్తృ త మవుతుందన్నారు. తెలుగుభాషలోనే చదవటం వలన మనుగడ ఉండదన్న బావాజాలం సరికాద న్నారు. మాతృభాషలో పరిణతి చెందని వారు ఏ భాషలోనూ పట్టు సాధించలేరన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ కళాశాల సాధించిన ప్రగతిని, గుర్తింపును వివరిం ... కళాశాల గ్రంథాలయ విభాగాధిపతి తిరుప ... మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి 20వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామ న్నారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సి పాల్ టి.భాగ్యకుమార్, పీజీ డైరెక్టర్ డాక్టర్ నరసిం హారావు, అకడమిక్ డైరెక్టర్ పాండురంగరావు, తెలుగు విభాగాధిపతి చలపతిరావు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న పూర్ణచంద్ హాజరైన విద్యార్థులు

**చిత్తరంజన్ శాఖ గ్రంథాలయంలో ..**

విజయవాడ కల్చరల్ : జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ గ్రంథా లయ వారోత్సవాలలో భాగంగా సత్యనారాయణ పురం చిత్తరంజన్ శాఖ గ్రంథాలయంలో మంగళ వారం కప్పగంతుల సోదరీమణులతో వీణా కచేరి నిర్వహించారు. శ్రీగణనాథం భజరే, బంటురీతి కొలు వు - హంసానాదంలో, బ్రహ్మమురారి సురార్చి త లింగం, సామజవరగమన- హిందోళ రాగం, తిల్లానా - ధురది రాగంలో రాగాలు వినిపించి అలరించారు.

కప్పగంతుల సోదరీమణుల వీణా కచేరి

Wed, 15 November 2017

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

**A College with Potential for Excellence (CPE)**
**All India 92nd Rank in NIRF by MHRD**

## College Activity Register 2017-18

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Persons | No. of Students participated | Brief Report of the Activity | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|---|
| 18th November, 2017 | MBA | Industry-Academia meet | Meet the CEO Programme | Sri D. Rama Krishna, CEO & MD, Effotronics Systems Pvt. Ltd | 80 | He said "Accepting risk & adapting to changes make an individual successful in business. Persons with strong determination & aspiration will find the sky as the limit for growth. | Dr. Mazharunnissa |





# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

## A College with Potential for Excellence (CPE)
## All India 92nd Rank in NIRF by MHRD

## College Activity Register 2017-18

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Persons | No. of Students participated | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|
| 20th November, 2017 | Library | Library Week celebrations | 50th National Library Week celebrations – Valedictory | Dr. Ravi Sarada, General Secretary, AP Library Association | 145 | Sri V. Tirupathi Rao |






# గ్రంథ పఠనంతో ఆత్మస్థయిర్యం

మాట్లాడుతున్న రావి శారద

పాల్గొన్న విద్యార్థినీ,విద్యార్థులు

వన్‌టౌన్ : గ్రంథ పఠనం పాఠకుల్లో ఆత్మస్థయిర్యాన్ని నింపుతుందని ఏపీ గ్రంథాలయ సంస్థ ప్రధాన కార్యదర్శి రావి శారద అన్నారు. కొత్తపేటలోని కేబీఎస్ కళాశాల గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న 50వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ సోమవారం ఆ కళాశాల ప్రాంగణంలో జరిగింది. ఆమె మాట్లాడుతూ ఎన్ని సాంకేతిక మాధ్యమాలు అందుబాటులోకి వచ్చినా తరగని విజ్ఞాన గని.. పుస్తకం అన్నారు. ఇటీవల అనేక మంది విద్యార్థులు తీవ్ర ఒత్తిళ్లకు గురవుతున్నారన్నారు. పుస్తకాలను చదివితే సమస్యను పరిష్కరించుకుని ముందుకు సాగే ధైర్యం కలుగుతుందన్నారు. 70 వేల పుస్తకాలతో కేబీఎస్ గ్రంథాలయం చక్కగా ఉందని కొనియాడారు. అనంతరం వారం నుంచి నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ కోశాధికారి టి.వీరయ్య గుప్తా, ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు, గ్రంథాలయ విభాగాధిపతి వి.తిరుపతిరావు, ఎస్ఆర్ఆర్ కళాశాల లైబ్రేరియన్ రంగనాయకమ్మ, అకడమిక్ డైరెక్టర్ జె.పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Tue, 21 November 2017
epaper.andhrajyothy.com//c/23892029

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

**A College with Potential for Excellence (CPE)**

**All India 92nd Rank in NIRF by MHRD**

## College Activity Register 2017-18

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | No. of Students participated | Name of the Incharge |
|---|---|---|---|---|---|
| 21st – 23rd November, 2017 | Women's Studies Centre& women Empowerment Cell | Workshop | Three Day Workshop on "Fabric Painting" | 60 | Dr. G. Krishnaveni |







## చేతివృత్తులతో భవిష్యత్‌కు భరోసా

వన్‌టౌన్ :విద్యార్థులు చేతివృత్తుల్లో నైపుణ్యం సంపాదించాలని కేబీఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు తెలిపారు. కేబీఎస్ కళాశాల ఉమెన్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో పిడిలైట్, ఫెవిక్రిల్ సంస్థలు కళాశాల ప్రాంగణంలో పెయింటింగ్, గ్లాస్ పెయింటింగ్, వివిధ వస్తువుల తయారీలపై విద్యార్థినులకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించారు. మూడు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ చేతి వృత్తులు భవిష్యత్‌కు భరోసానిస్తాయని చెప్పారు. జీవితంలో రాణించటానికి, స్థిరపడటానికి అవి ఎంతగానో తోడ్పడతాయన్నారు. విద్యార్థినులు చదువుతో పాటుగా అవకాశమున్నటువంటి చేతివృత్తుల్లోనూ ప్రావీణ్యం సంపాదించాలని సూచించారు. సీనియర్ అధ్యాపకురాలు డాక్టర్ వి.సుభాషిణి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోనూ అద్భుతంగా రాణిస్తున్నారన్నారు. అనంతరం విద్యార్థినులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని స్టడీ సెంటర్ కన్వీనర్ డాక్టర్ జి.కృష్ణవేణి, సభ్యులు డాక్టర్ ముజరున్నీసా, ఓ శైలజ, జానకీ, ఫెవిక్రిల్ సంస్థ ప్రతినిధి తిరుపతిరావు, ట్రైనర్ అజిత తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లను అందిస్తున్న డాక్టర్ నారాయణరావు

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

**A College with Potential for Excellence (CPE)**

**All India 92nd Rank in NIRF by MHRD**

## College Activity Register 2017-18

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Person (s) | No. of Students participated | Brief Report of the Activity | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|---|
| 25th November, 2017 | Dept. of English | Workshop | UGC Sponsored One Day National Workshop on "English Accent Training: A Trainer Training Programme" | Prof. P. Rajasekhar, former Registrar, ANU, Guntur | 120 Lecturers from different colleges | The training programme is intended to equip the English Teachers with comprehensive knowledge and the necessary skills to impart & analyse the subject of English. | Sri E. Vara Prasad |





ఆంగ్ల భాషా నైపుణ్యాలకు ప్రాధాన్యమివ్వాలి

పాతబస్తీ, నవంబర్ 25: ప్రపంచ దేశాల మధ్య సంబంధాలను పటిష్టపరచే గొప్ప మాధ్యమంగా ఆంగ్ల భాష నిలిచిందని వక్తలు అన్నారు. కాకరపర్తి భవనారాయణ కళాశాల ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో 'ఇంగ్లీష్ యాక్సెంట్ ట్రైనింగ్' పేరుతో ఒకరోజు జాతీయ వర్క్‌షాప్‌ను శనివారం నిర్వహించారు. ప్రారంభ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య పేటేటి రాజశేఖర్ మాట్లాడుతూ ఆంగ్లభాష ఎక్కడా నిర్దిష్టమైన ప్రమాణాలతో లేదన్నారు.

ప్రస్తుతం భావ వ్యక్తీకరణకు సంబంధించి ఆంగ్ల భాషా నైపుణ్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజస్ యూనివర్శిటీ (ఇఫ్లూ) ఫోనిటిక్స్ అండ్ స్పోకెన్ ఇంగ్లీష్ విభాగాధిపతి ఆచార్య శైలేంద్ర జయరాజు మాట్లాడుతూ ఆంగ్ల భాష ఒక్కో దేశంలో ఒక్కో రీతి

వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న ఆచార్య పేటేటి రాజశేఖర్

యాసలో మనకు వినిపిస్తుందన్నారు. ముగింపు సభకు ముఖ్యఅతిథిగా హాజరైన కృష్ణా విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగాధిపతి ఆచార్య ఎస్ ఉషా మాట్లాడుతూ ఆంగ్ల భాష ప్రాధాన్యతను వివరించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎస్ రజిత్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధి అవకాశాలకు సంబంధించి ఆంగ్లం చాలా కీలకంగా మారింద న్నారు. ఆంగ్లంపై పట్టు కలిగిన విద్యార్ తప్పకుండా ఉపాధిని పొందుతున్నా రని చెప్పారు. ఈ కార్యక్రమానికి కళా శాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణ రావు అధ్యక్షత వహించగా అకడమిక్ డైరెక్టర్ జే పాండు రంగారావు, విభాగా ధిపతి ఈ వరప్రసాద్ తదితరు పాల్గొన్నారు.

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

**A College with Potential for Excellence (CPE)**

**All India 92nd Rank in NIRF by MHRD**

## College Activity Register 2017-18

| Date | Organized by | Title of the Activity | No. of Students participated | Name of the Incharge |
|---|---|---|---|---|
| 25th November, 2017 | National Cadet Corps (NCC) | NCC Day Celebrations | All NCC Cadets | Lt. K.P.T. Vijay Bhaskar |







**ఎన్‌సీసీతో ఉజ్వల భవిష్యత్తు**

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ నారాయణరావు

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** విద్యార్థులు ఎన్‌సీసీలో చేరితే భవిష్యత్తు బాగుంటుందని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ నారాయణరావు అన్నారు. 69వ ఎన్‌సీసీ దినోత్సవాన్ని కళాశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దడంలో ఎన్‌సీసీ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. దేశభక్తి భావాన్ని పెంపొందించుకుంటూ విద్యార్థులు తమను తాము ఉత్తమంగా తీర్చిదిద్దుకునేందుకు ఎన్‌సీసీ దోహద పడుతుందని పేర్కొన్నారు. తమ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థులు ఆర్‌డీ క్యాంపునకు ఎంపికై ప్రతిభ చూపారని తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థులకు బి, సి ధ్రువ పత్రాలు అందజేశారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రదర్శించిన ఆయుధ విన్యాసం, ప్రత్యేక కవాతు విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ భాగ్యకుమార్, ఎన్‌సీసీ 17 (ఎ) బెటాలియన్ అధికారి దయానంద్, మనోజ్‌కుమార్, విజయ్‌భాస్కర్ పాల్గొన్నారు.

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

## A College with Potential for Excellence (CPE)

## All India 92nd Rank in NIRF by MHRD

## College Activity Register 2017-18

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of the Resource Person(s) | No. of Students participated | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|
| 29th November, 2017 | Debating & Quiz Club (PRAGNA) | Competitions | 38th State Level Inter – Collegiate Competitions | Sri Sasri, Orator, Critic, Writer in Telugu & English | 100 | Ms. S. Santha Kumari |





# ప్రతిభకు పదును పెట్టాలి: రచయిత సశ్రీ

**వన్‌టౌన్:** విద్యార్థులు తమలోని ప్రతిభకు పదును పెట్టినప్పుడే విజయాలను సొంతం చేసుకోగలరని ప్రముఖ రచయిత సశ్రీ అన్నారు. కొత్తపేటలోని కేబీఎన్ కళాశాల డిబేటింగ్ అండ్ క్విజ్ క్లబ్ ఆధ్వర్యంలో ' ప్రజ్ఞ ' పేరుతో నిర్వహిస్తున్న 38వ రాష్ట్ర స్థాయి అంతర్ కళాశాలల డిబేట్, క్విజ్ పోటీలు బుధవారం ఆ కళాశాల ప్రాంగణంలో జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభోత్సవ సభకు ముఖ్య అతిథిగా హాజరైన సశ్రీ మాట్లాడారు. విద్యార్థులు తరగతి గదిలో సముపార్జించే విజ్ఞానంతో పాటుగా భావవ్యక్తీకరణ తదితర అంశాల్లోనూ రాణించాల్సి ఉందన్నారు. తద్వారా అనుకున్న లక్ష్యాలను సాధించగలరన్నారు. విద్యార్థులు నిరంతరం అధ్యయనం చేస్తూ ముందుకు సాగితేనే భవిష్యత్‌లో మంచిగా రాణించేందుకు అవకాశముంటుందన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎస్.రజిత్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఆశావహ దృక్పథంతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి.భాగ్యకుమార్, అకడమిక్ డైరెక్టర్ జే.పాండురంగారావు, క్లబ్ కన్వీనర్ శాంతి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రచయిత సశ్రీ

ఆంధ్రజ్యోతి Thu, 30 November 2017
epaper.andhrajyothy.com//c/24281654

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

## A College with Potential for Excellence (CPE)

## All India 92nd Rank in NIRF by MHRD

## College Activity Register 2017-18

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of the Resource Person (s) | No. of Students participated | Brief Report of the Activity | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|---|
| 1st December, 2017 | NCC, NSS & Red Ribbon Club | Awareness Programme | Conducting Rally and Awareness Programme | Prof. Dr. P. Rambabu, Skin & V.D. Clinic, Vijayawada | KBNC NCC &NSS Students | World Aids day is an opportunity to show solidarity with the millions of people living with HIV worldwide. | Lt. KPT Vijaya Bhaskar & Sri V. Sehagiri Rao |








అవగాహనతో ఎయిడ్స్ దూరం

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

**A College with Potential for Excellence (CPE)**

**All India 92nd Rank in NIRF by MHRD**

## College Activity Register 2017-18

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of the Resource Person (s) | No. of Students participated | Brief Report of the Activity | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|---|
| 2nd December, 2017 | NCC & NSS | Awareness Programme | National Pollution Prevention Day | Sri B.S.S. Prasad, Member Secretary, IFS, APPCB | 200 Students | One of the leading factors of celebrating the national pollution control day every year is to manage & control the industrial pollutants leading to all types of pollution. | Lt. KPT Vijaya Bhaskar & Sri V. Sehagiri Rao |





# కాలుష్య నివారణ అందరి బాధ్యత

సభలో ప్రసంగిస్తున్న మధుసూదనరావు

పాతబస్తీ, డిసెంబర్ 2: కాలుష్యాన్ని నివారించటం సమాజంలోని అందరి బాధ్యతని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ డాక్టర్ బీ మధుసూధనరావు అన్నారు. ఏపీ కాలుష్య నియంత్రణ మండలి సహకారంతో కాకరపర్తి భవనారాయణ కళాశాల ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విభాగాల ఆధ్వర్యంలో జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ, సదస్సులను కళాశాల ఆవరణలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హాజరైన డాక్టర్ బీ మధుసూధనరావు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కాలుష్య శాతం పెరుగుతూ వస్తుందన్నారు. ఈ పరిణామం యావత్ మానవాళిని ఆందోళనకు గురి చేస్తుందన్నారు. లెఫ్టినెంట్ కల్నల్ మహేష్‌కుమార్ మాట్లాడుతూ అవగాహనా రాహిత్యం, ప్రజల నిర్లక్ష్యం వెరసి కాలుష్యాన్ని పెంచుతున్నాయన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ మంచినీరు కొనుగోలు చేసి తాగే దుస్థితికి వచ్చామన్నారు. రానున్న రోజుల్లో మానవాళి నిర్లక్ష్యం ఇలాగే కొనసాగితే పీల్చే గాలిని సైతం కొనుగోలు చేయాల్సిన పరిస్థితి దాపురిస్తుందన్నారు. విద్యార్థులు చెట్ల పెంపకం, కాలుష్య కారకాలపై ప్రచారం చేయటం వంటి కార్యక్రమాలను విస్తృత చేయాలన్నారు. తొలుత విద్యార్థులకు నిర్వహించిన పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. అదే విధంగా జానపద కళాకారుల కళాజాతలతో కాలుష్యంపై అవగాహన రూపకాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరన్‌మెంట్ ఇంజనీర్ ఈ సత్యనారాయణ, ఎన్‌సీసీ బెటాలియన్ ఏవో లెఫ్టినెంట్ కల్నల్ పీ కుమార్ తదితరులు ప్రసంగించారు.

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

**A College with Potential for Excellence (CPE)**

**All India 92nd Rank in NIRF by MHRD**

## College Activity Register 2017-18

| Date | Organized by | Title of the Activity | No. of Students participated | Name of the Incharge |
|---|---|---|---|---|
| 4th December, 2017 | Physical Education | KRUIC – Krishna University Handball (Women) Tournament – 2017-18 | 50 (Students from Outside Colleges) | Dr. M. Sambasiva Rao |





# క్రీడలతో మనో వికాసం

- సీనియర్ జాతీయ పోటీలకు ఏపీ మహిళా హ్యాండ్‌బాల్ జట్టు

పోటీలకు ఎంపికైన ఏపీ మహిళా హ్యాండ్‌బాల్ జట్టు

వన్‌టౌన్, జనవరి 22 (కెఎన్ఎన్) :క్రీడలతో మానవ వికాసం సాధ్యమవుతుందని కాకరపర్తి భావన్నారాయణ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎన్ రజిత్ కుమార్ అన్నారు. ఈనెల 24వ తేదీ నుండి బిలాయ్ (చత్తీస్ ఘడ్) లో జరిగే 45వ సీనియర్ జాతీయ హ్యాండ్‌బాల్ పోటీలకు ఏపీ మహిళా హ్యాండ్‌బాల్ జట్టు పయనమైంది. ఈ జట్టుకు ఈ నెల 16వ తేదీ నుంచి కృష్ణజిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్, కాకరపర్తి భావనారాయణ కళాశాల క్రీడా విభాగం ఆధ్వర్యంలో ఆ కళాశాల ప్రాంగణంలో శిక్షణా శిబారం జరిగింది. ఆదివారం శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రజిత్‌కుమార్ మాట్లాడుతూ క్రీడాకారులు పోటీల్లో రాష్ట్రానికి మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు. రాష్ట్రసంఘం కార్యదర్శి ఎస్. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బిలాయ్‌లో జరిగే జాతీయ పోటీల్లో ఏపీ సీనియర్ జట్టు మంచి రాణింపును ప్రదర్శిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. సహకరించిన కళాశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు పీ. సత్యనారాయణ, కోశాధికారి పీఆర్ఎం లెనిన్, జిల్లాసంఘం ఉపాధ్యక్షులు పీఎస్ఎన్ రాజు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్‌పీ. నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

Mon, 23 January 2017
epaper.prabhanews.com//c/16311622

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

**A College with Potential for Excellence (CPE)**

**All India 92nd Rank in NIRF by MHRD**

## College Activity Register 2017-18

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of the Resource Person (s) | No. of participated | Brief Report of the Activity | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|---|
| 8th & 9th December, 2017 | Research Promotion & Monitoring Cell | National Seminar | ICSSR Sponsored Two Day National Seminar on "Green Accounting – Issues & Implementations" | Sri V. Rama Manohara Rao, IRAS, Special Commissioner, APCRDA | 70 | The objective of the seminar is to devise accounting policies to recognize the costs & benefits associated with green accounting policies. | Prof. V. Jyothi |






# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రజాశక్తి -వన్‌టౌన్

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి లక్ష్యమని ఏపిసిఆర్‌డిఎ ప్రత్యేక కమిషనర్ వి.రామమోహన్‌రావు అన్నారు. వన్‌టౌన్ కాకరపర్తి భావనారాయణ కళాశాల ఆధ్వర్యంలో గ్రీన్ అకౌంటింగ్ ఇష్యూస్ అండ్ ఇంప్లిమెంటేషన్స్ అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు శుక్రవారం కళాశాలలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభ సభకు రామమోహన్‌రావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక నిపుణులు, కార్యనిర్వహణలో పని చేసే నిపుణులు రూపొందించే భవిష్యత్తు ప్రణాళిక వల్ల, నిర్వహించే కార్యక్రమాల వల్ల పర్యావరణానికి నష్టం తప్పనిసరని, దానిని నివారించే బాధ్యత ప్రస్తుతం కీలకంగా మారిందని తెలిపారు. కేవలం ఆర్థిక అంశాలే కాకుండా పర్యావరణ ప్రధానంశంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని ఆయన సూచించారు. అనంతరం ఆంధ్రా విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగ ఆచార్యులు ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ మేనేజ్‌మెంట్ రంగంలో నూతనంగా వస్తున్న అంశాలపై మరింత చర్చ జరగాలన్నారు. గ్రీన్ అకౌంటింగ్ వంటి నూతన అంశాలపై మరింత అధ్యయనం కొనసాగాలని చెప్పారు. సదస్సులో బెంగుళూర్ విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగ డీన్ ఎం.మునినారాయణప్ప, ఇండియన్ కౌన్సిల్ ఫర్ బిజినెస్ ఎడ్యుకేషన్ చైర్మన్ ఆచార్య బిసి.సంజీవయ్య, కన్వీనర్ డాక్టర్ వి.జ్యోతి, కళాశాల ప్రిన్స్‌పల్ డాక్టర వి.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న రామమోహన్‌రావు

Sat, 09 December 2017

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

### A College with Potential for Excellence (CPE)
### All India 92nd Rank in NIRF by MHRD

## College Activity Register 2017-18

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of the Resource Person (s) | No. of participated | Brief Report of the Activity | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|---|
| 13th & 14th December, 2017 | Chemistry (UG) | National Seminar | UGC Sponsored (Under Autonomous Grants) Two Day National Seminar on "The Role of Chemist for Sustainable Environment" | Dr. D. Rama Sekhar Reddy, Head, Dept. of Chemistry, KRU | 119 | The aim of this seminar is to provide a platform to the researchers & practitioners from both academia as well as industry to bring solutions for sustainable environment. | Smt. M. Sudha Rani |






## విద్యార్థులు నూతన ఆవిష్కరణపై దృష్టి సారించాలి

వన్‌టౌన్, డిసెంబర్ 13 (ప్రభన్యూస్) :విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని కృష్ణ విశ్వవిద్యాలయం రసాయనశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ డి. రామశేఖరరెడ్డి అన్నారు. పాతబస్తీలోని కెబియన్ కళాశాల రసాయన శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ది రోల్ ఆఫ్ కెమిస్ట్ ఫర్ సస్టైనబుల్ ఎన్విరాన్‌మెంట్ అంశంఎ రెండు రోజుల పాటు జాతీయ సదస్సును బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రామశేఖరరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రసాయనశాస్త్రంలో పలు నూతన ఆవిష్కరణలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ముఖ్యంగా ఫార్మారంగంలో చోటు చేసుకుంటుంన్న ఆవిష్కరణలకు ప్రజలకు ఎంతగానో మేలు జరుగుతుందన్నారు. ఆ దిశగా విద్యార్థులు మరింత లోతైన అధ్యయనాలు జరిపేందుకు కృషిచేయాలన్నారు. రెండు రోజుల పాటు కేబియన్‌లో జరుగుతున్న జాతీయ సదస్సు విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని కళాశాల కమిటీ అధ్యక్షులు ఉప్పల సాంబశివరావు అన్నారు. ఆవిష్కరణలు ఉధృతమైతే ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. ఐఐటి చెన్నై రసాయన శాస్త్ర అధ్యాఎకులు బెరయ్యబైరే మాట్లాడుతూ రసాయనశాస్త్రంలో అనేక నూతన శాఖలు ముందుకు వచ్చాయన్నారు. ఆయా అంశాల్లో అవగాహనతో పాటుగా ప్రత్యేకతను సాధించినట్లైతే మంచి ఉపాధి లభిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు, అకడమిక్ డైరక్టర్ జే. పాండురంగారావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టీ. భాగ్యకుమార్, ఎం. సుధారాణి తదితరులు పాల్గొన్నారు

సమావేశంలో మాట్లాడుతున్న రామశేఖర రెడ్డి

విజయవాడ ఆంధ్రప్రభ Thu, 14 December 2017 epaper.prabhanews.com//c/24771494

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

## A College with Potential for Excellence (CPE)
## All India 92nd Rank in NIRF by MHRD

### College Activity Register 2017-18

